# 44. (115)

"అద్వితీయ దేవునికి ఘనతయు మహిమయు కలుగును గాక" యూదా 25

పల్లవి: వందనమో వందనమేసయ్యా  అందుకొనుము మా దేవా మాదు – వందన మందుకొనుమయా

1.ధరకేతెంచి ధరియించితివా – నరరూపమును నరలోకములో మరణమునొంది మరిలేచిన

మా మార  మహిమరాజా నీకిదే వందన మందుకొనుమయా ॥వందన॥

2.పాపిని జూచి ప్రేమను జూపి – కరుణాకరముచే కల్వరి కడకు నడిపించి కదు ప్రేమతో

కడిగి కన్నీటిని తుడిచిన నీ ప్రేమకు సాటియే లేదిలలోన ॥వందన॥

3.ఉదయించితివా నన్నుద్ధరింప – ధరియించితివా దారుణమరణము దయతలచి దరిద్రుని

Anna Global Ministries

పిలచి దారిని జూపిన దాతా దేవా హృదయార్పణ నర్పింతు ॥వందన॥

4. అనాధుండను నా నాధుండా – అండవై నాకు బండగనుండు అంధుడ నేను

నా డెందమున నుండి నడిపించు  క్రీస్తుండా స్తుతిపాత్రుండ – స్తుతింతు ॥వందన॥

5.జగమును వీడి పరమున కరిగి – పరిశుద్ధాత్మను వరమును విరివిగ నరులకై

వరదా ధరలో పోసిన దురితదూరుడ రావా రాజా నీకిదే నా స్తుతియాగం ॥వందన॥

6.పరమునుండి పరిశుద్ధులతో పరిపూర్ణ ప్రభూ ప్రభావముతో ప్రవిమలుడా ప్రత్యక్షం

బగుదువు  అక్షయ దేహము తక్షణమిచ్చు – క్షితినిన్ చేరి స్తుతింతు ॥వందన॥

7. స్తుతిస్తోత్రార్హుడా పరమ పూజ్యుడ వర్ణనాతీతుడా ధవళవర్ణుడా రత్నవర్ణుడ రిక్తుడ వైతివి

ముక్తినిచ్చిన దాతా నీకిదే వందన మందుకొనుమయా ॥వందన॥